క్లుప్తంగా

వరి చిగుళ్లు తుంచి నాటాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

గుర్ల: వరి నాట్లు వేసేముందు చిగుళ్లను తుంచి నాటుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త శ్యామ సుందర్ సూచించారు. మండలంలోని జమ్ము పేట, వల్లాపురంలో వరినాట్లను శుక్రవారం పరిశీలించారు. వరినారును బీజామృతంలో ముంచి నాటుకోవడం వల్ల చీడపీడలు ఆశిం చవన్నారు. చిగుళ్లను తుంచి నాటడం వల్ల మొక్క దుబ్బుకట్టి దిగుబడి పెరుగుతుంద న్నారు. ఆయనతో పాటు ఏఓ తిరుపతిరావు ఉన్నారు.

కంప్యూటర్, ప్రింటర్ వితరణ



కంప్యూటర్‌ను అందజేస్తున్న స్థానిక నేతలు

గుర్ల: మండలంలోని పెనుబర్తి ప్రాథమికోన్న త పాఠశాలకు శ్రీలక్ష్మీసాయి స్టీల్స్ కంపెనీ ప్రతినిధులు కంప్యూటర్, ప్రింటర్‌ను వితరణ చేశారు. స్థానిక నేతలు తుమ్మగుంటి పరమేష్, సంచాన సన్యాసినాయుడు, మండల అప్పల నాయుడు, గుషిడి సూర్యారావు చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం గణపతిరావుకు శుక్రవారం అందజేశారు. పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయా లను కల్పిస్తామని స్టీల్ కంపెనీ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

స్టాక్ పాయింట్‌కు చేరిన పాఠ్యపుస్తకాలు



స్టాక్ పాయింట్‌కు చేరుకున్న పుస్తకాలను సరిచూస్తున్న ఎంఈఓ-2

గజపతినగరం: నియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అవసరమైన నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు శుక్ర వారం వచ్చాయని ఎంపీఓ సాయిచక్రధర్ అన్నారు. వాటిని స్థానిక బాలుర హైస్కూల్ లో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌లో భద్రప రిచినట్లు చెప్పారు. పాఠ్యపుస్తకాలు, నోట్‌బు క్స్‌ను త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చేరవేయనున్నట్లు చెప్పారు. గజపతినగరం మండలానికి సంబంధించి ఇం టర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పుస్తకాలు 2,348 వచ్చాయన్నారు.

మురుగుకాలువ పరిశీలన



మురుగుకాలువను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బొండపల్లి: మండలంలోని గొట్లాం పం చాయతీ పరిధి రెడ్డిపేట గ్రామంలో వివాదా నికి కారణమైన మురుగునీటి కాలువను ఎం పీడీఓ ఎస్.హరిహరరావు శుక్రవారం పరి శీలించారు. కాలువ ద్వారా దిగువకు మురు గునీరు వెళ్లకుండా నిలిచిపోయినట్లు గుర్తిం చారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో ఎక్కడా మురుగునీరు నిలిచిపోకుండా పం చాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి వనరుల చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ఈఓపీఆర్డీ సుగుణక రరావు, నాయకులు కోరాడ కృష్ణ ఉన్నారు.

300 మద్యం సీసాలు ధ్వంసం



మద్యం సీసాలను ధ్వంసం చేస్తున్న పోలీసులు

బొండపల్లి: మండల పరిధిలో 11 కేసుల్లో సీజ్ చేసిన 300 మద్యం బాటిళ్లను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ డీవీజీ రాజు పర్యవేక్షణలో మద్యం సీసాలను ధ్వం సం చేసినట్లు ఎస్సై కె.లక్ష్మణరావు తెలిపారు. మద్యం అక్రమ రవాణా, అమ్మకాలపై నిఘా పెంచినట్లు చెప్పారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

భోగాపురం: ముంజేరు గ్రామానికి చెందిన రాయపురెడ్డి సురేష్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ రవికుమార్ తెలిపారు. నిందితు డు అదే గ్రామానికి చెందిన ఓ బాలికను మే 21వ తేదీన కిడ్నాప్ చేసినట్లు బాలిక తల్లిదం డ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడు హైదరాబాద్‌లో ఉన్నట్లు సమా చారం తెలుసుకున్న ఎస్సై సూర్యకుమారి, సిబ్బంది అక్కడకు వెళ్లి యువకుడ్ని అదుపు లోకి తీసుకున్నారు. ఈ విషయమై డీఎస్పీ గోవిందరావు శుక్రవారం ముంజేరు గ్రామా నికి వెళ్లి విచారణ చేశారు.

పాఠశాల ఇలా.. చదువులు ఎలా?



శిథిలావస్థలో ఉన్న బంగారయ్యపేట పాఠశాల భవనం

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి పం చాయతీ పరిధి బంగారయ్యపేట గిరిజన గ్రామం లోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. శ్లాబు పెచ్చులు ఊడిపోవడంతో ఐరన్ రాడ్లు బయ టకు కనిపిస్తున్నాయి. గోడలు బీటలు వారాయి. ఈ పాఠశాలలో చిట్టివానిపాలెం, బంగారయ్యపేట గ్రామాల నుంచి 1-5వ తరగతి వరకు 16 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల శిథిలా వస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయపడుతున్నారు. అలాగే పాఠశాలకు సరైన రోడ్డు లేకపోవడంతో పిల్లలు పొలాల గట్లు, పుట్టలు, తోటల వెంబడి రెండు కిలోమీటర్ల మేర నడిచి వెళ్లాల్సి వస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. అధికారులు స్పందించి పాఠశాల భవనానికి మరమ్మతులు చేయడంతో పాటు రోడ్డు వేయాలని వారంతా కోరుతున్నారు.



పెచ్చులూడిన శ్లాబ్



గట్లు మీదుగా పాఠశాలకు వెళ్తున్న బంగారయ్యపేట విద్యార్థులు

పాఠశాల పరిశీలన



సోంపురం పాఠశాలలో గణితం బోధిస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: మండలంలో సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'శిక్షా సప్తాహ్' కార్యక్రమాన్ని ఎంఈఓ బాలభాస్కరరావు శుక్ర వారం పరిశీలించారు. పాఠశాలలో ఐఎస్‌పీ ప్యానెల్స్, కంప్యూటర్లు, ట్యాబ్స్, డిజిటల్ పరికరా లను తనిఖీ చేశారు. డిజిటల్ తరగతుల నిర్వహ ణను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులకు గణితంలో పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబ ట్టడం ద్వారా వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షిం చారు. పాటూరు ప్రాథమిక పాఠశాలను ఎంఈ ఓ-1 జగదీశ్వరరావు సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును తనిఖీ చేశారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణులతో బొత్స మమేకం



వైఎస్సార్‌సీపీ నాయకులతో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలోని వైఎస్సా ర్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎం పీటీసీ సభ్యులతో రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ శుక్రవారం మమేకమయ్యారు. వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకుని వారితో ముచ్చటించారు. గ్రామాల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు. అధికారం ఉన్నా, లేకపోయినా అనునిత్యం ప్రజల పక్షాన నిలబడాలని, ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. అంతకుముందు కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా అమరులైన జవాన్ లకు నివాళులర్పించారు. వారి సేవలను, త్యాగాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో గరివిడి జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, పార్టీ మండల అధ్య క్షుడు కొణిశ కృష్ణంనాయుడు, చీపురుపల్లి మండల నాయకులు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలి రెడ్డి శ్రీనివాసులనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఏఎంసీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, మెరకముడిదాం మండల నాయకులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్వీ.రమ ణరాజు, తాడ్డి వేణు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, గుర్ల మండల నాయకులు రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణరాజు, జడ్పీటీసీ సీర అప్పలనాయుడు, నాలుగు మండలాల పీఏ సీఎస్ అధ్యక్షుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొ న్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

• జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



సత్యారావును పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, తదితరులు

లక్కవరపుకోట: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పార్టీ పునర్వై భవానికి కార్యకర్తలు కృషిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో చందులూరు మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు యడ్ల సత్యారావు గత కొంతకాలంగా తీవ్ర అనారో గ్యంతో బాధపడుతుండడంతో శుక్రవారం ఆయన్ను పరామర్శించారు. రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడుబా బుతో కలిసి సత్యారావు ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని, అండగా ఉం టామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇటీవల జరి గిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 43 శాతం ఓట్లు పోలయ్యాయని, తక్కువ ఓట్లుతోనే అధికారం కోల్పోయామని అన్నారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వారితో పాటు మాజీ డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, సత్యవంతుడు, ఎంపీటీసీలు ఎడ్ల కిషోర్, తదితరులు ఉన్నారు.

వెల్‌నెస్ కేంద్రం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న అధికారి

కొత్తవలస: మండలంలోని సంతపాలెం హెల్త్ వెల్ నెస్ కేంద్రాన్ని జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు శుక్ర వారం తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ ఆరోగ్య మిషన్ అమలు, ఆరోగ్య సిబ్బంది పనితీరు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దెందేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 మందికి హెచ్‌బీ పరీక్షలు చేశారు. తక్కువ హీమోగ్లోబిన్ ఉన్నవారు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. టాస్క్‌ఫోర్స్ బృందంలో జిల్లా గణాంకాధికారి ధర్మారావు, డీపీహెచ్ఎన్ఓ సత్యవతి, డీపీఓ రామానుజంనాయుడు, ఎంఐ ఎస్ శ్రీనివాసు ఉన్నారు. వారి వెంట పీహెచ్ఎన్ రమణమ్మ, హెచ్‌వీ బేబీరాణి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రశాంతి, హేమలత, ఏఎన్ఎం శంకరమ్మ, పైడి తలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీ



రాగి సామగ్రిని తీసివేసిన ట్రాన్స్‌ఫార్మర్

గుర్ల: మండల కేంద్రంలో దొంగలు హల్‌చల్ చేస్తు న్నారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారు. మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం రాత్రి చోరీ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ వైర్లను కత్తిరించి, వాటిలో ఉన్న విలు వైనా రాగి సామాగ్రిని ఎత్తుకెళ్లారు. మిగిలిన స్టీల్, ఇనుప సామగ్రిని అక్కడే పడేశారు. ట్రాన్స్‌ఫార్మర్ చోరీపై లేఅవుట్‌లో ఉన్న వాటర్ బాటిళ్ల కంపెనీ యజమాని గొల్లపూడి సత్యనారాయణమూర్తి పోలీ సులకు, విద్యుత్ శాఖాధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.

లేఅవుట్‌పై హైకోర్టు స్టేటస్‌కో

శృంగవరపుకోట: పట్టణంలో చెరువును కబ్జా చేసి అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో ఎలాంటి క్రయవిక్రయాలు చేపట్టరాదని హైకోర్టు ఆదేశిం చింది. సుమారు 7 ఎకరాల విస్తీర్ణం ఉన్న చెరు వును కప్పేసి ప్లాట్లుగా మార్చేసిన దానిలో పలు వురు అధికారులు, ప్రజాప్రతినిధుల హస్తం ఉందంటూ పట్టణానికి చెందిన వ్యక్తి హైకో ర్టును ఆశ్రయించడంతో హైకోర్టు దీనిపై స్టేట స్‌కో ఇచ్చింది. దీంతో ఎస్.కోట పట్టణంలోని పలు లేఅవుట్ల యాజమానులు, కొనుగోలుదా రుల గుండెల్లో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. ఈ వివాదం ఎటు మలుపు తిరుగుతుందో, ఎన్ని ఆక్రమణలు బయటికి వస్తాయో అన్న చర్చ సాగుతోంది.

ఆధార్‌లో తప్పుల సవరణకు నేటితో గడువు పూర్తి

మెరకముడిదాం: ఆధార్ కార్డులో తప్పులు సరి చేసుకునేందుకు, మార్పులు, చేర్పులు చేసుకు నేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈ నెల 27తో ముగుస్తుందని ఎంపీడీఓ పావని తెలి పారు. మండలంలో గర్భాం, సాతాంవలస గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాల్లో వివరాలు నమోదు, మార్పులు చేర్పులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

యువత చేతిలో దేశాభివృద్ధి



సైనికుల పోరాటాలను విద్యార్థులకు వివరిస్తున్న ఎస్ఐ భాస్కరరావు

గుర్ల: యువత దేశభక్తి పెంపొందించుకోవాలని ఎస్ఐ భాస్కరరావు సూచించారు. కార్గిల్ విజ య్ దివస్ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశా లలో విద్యార్థులతో కలిసి కార్గిల్ యుద్ధంలో అమరులైన జవాన్లకు శుక్రవారం నివాళులర్పిం చారు. దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించే శక్తి యువతపై ఉందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచిం చారు. క్రమశిక్షణతో చదువుకోవాలని, జీవితం లో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రుల ఆకాం క్షలు నెరవేర్చాలన్నారు. సైనికులు చేస్తున్న పోరా టాలను విద్యార్థులకు వివరించారు.

అవసరం మేరకే ఎరువుల వినియోగం

గజపతినగరం రూరల్: రైతులు భూసార పరీక్ష లకు అనుగుణంగా తగిన మోతాదులో ఎరు వులు వినియోగించినట్లయితే ఆశించిన దిగుబ డులు పొందవచ్చని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు మహారాజన్ సూచించారు. మం డలంలోని కొణిశ గ్రామంలో 'ఆత్మ పథకం' పే రుతో భూసార పరీక్షలపై రైతులకు శుక్రవారం ఒక్కరోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు వేసేముందు పొలాల్లో గత్తంతో పాటు పచ్చిరొట్ట ఎరువును వినియోగించాలని సూచిం చారు. అనంతరం భూసారంపై రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం లో శిక్షణా కేంద్ర నిర్వాహకురాలు గోవిందమ్మ, వ్యవసాయ శాఖాధికారులు ధనలక్ష్మి, మల్లికార్జు నరావు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాఢ సారె



ఊరేగింపుగా సారె తీసుకొని వస్తున్న ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు

చీపురుపల్లి: పట్టణంలోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మ వారికి భక్తులు శుక్రవారం సారె సమర్పించారు. ఆషాఢ మాసంలో అమ్మవారికి సారె సమర్పించడం సాంప్రదాయంగా వస్తోంది. పట్టణానికి చెందిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సం ఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. దేవాదాయశాఖ ఈఓ జి.శ్రీ నివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరు కుమార్ నేతృత్వంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూ రావు, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి సమర్పించిన సారె

ముమ్మరంగా ఖరీఫ్ పనులు



జిన్నాంలో వరి నారుమడిని పరిశీలిస్తున్న రైతు



బగ్గాంలో పొలాన్ని ట్రాక్టర్‌తో దమ్ము పడుతున్న రైతు

అల్పపీడన ప్రభావంతో కొద్దిరోజు లుగా విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. దీంతో రైతులు ఖరీఫ్ సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. చెరు వులు, కాలువలు, పొలాల్లో దమ్ము లకు సరిపడా నీరు చేరడంతో ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ల సాయంతో పొలాలను దమ్ము చేసి వరినాట్లు చేపడుతున్నారు. మండ లంలో 55 శాతం ఊబాలు పూర్త యినట్లు వ్యవసాయశాఖ అధికా రులు చెపుతున్నారు.

– గజపతినగరం రూరల్

రైల్వే అర్బన్ బ్యాంక్ డెలిగేట్‌గా జగన్



చీపురుపల్లి: జగన్‌ను అభినందిస్తున్న రైల్వే ఉద్యోగులు

చీపురుపల్లి: రైల్వే అర్బన్ బ్యాంక్ డెలిగేట్‌గా పట్టణా నికి చెందిన రైల్వే ఉద్యోగి కుమరపు జగన్ ఎన్ని కయ్యారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ తర పున రైల్వే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. తనకు మద్దతు తెలిపి గెలి పించిన రైల్వే ఇంజినీరింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే ఉద్యోగులకు చక్కని సేవలు అం దించేందుకు కృషి చేస్తానన్నారు. పొందూరు నుంచి గరివిడి వరకు పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులు శుక్ర వారం ఆయన్ను కలిసి అభినందించారు.

రైల్వే క్రెడిట్ సొసైటీ ఎన్నిక

శృంగవరపుకోట: స్థానిక రైల్వే స్టేషన్‌లో సౌత్ ఈస్టర్న్ ఎస్ఈసీఈ కోపరేటివ్ రైల్వే ఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు గురువారం జరి గాయి. ఎన్నికల అధికారిగా ఇంజినీర్ పాదం గణేష్ వ్యవహరించారు. ఎన్నికల్లో శ్రామిక్ కాంగ్రెస్ అభ్య ర్థి గొర్లె దంతి విజయం సాధించారు. దంతికి 96 ఓట్లు, శ్రామిక్ యూనియన్ అభ్యర్థి జె.సతీష్‌బాబు 75 ఓట్లు వచ్చాయి. 6 ఓట్లు ఇన్‌వ్యాలీడ్ అయినట్లు ఉద్యోగులు చెప్పారు. ఈ సందర్భంగా దంతి మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచే స్తామన్నారు.



ఎస్.కోట: విజయోత్సవాల్లో శ్రామిక్ కాంగ్రెస్ ప్రతినిధులు

పరిశుభ్రత, పౌష్టికాహారంతో ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ ఎన్.ఆరుద్ర

చీపురుపల్లి రూరల్(గరివిడి): కిశోర బాలికలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఎన్.ఆరుద్ర అన్నారు. గరివిడి ప్రాథమికో న్నత పాఠశాలలో, గెడ్డపువలస ప్రాథమిక పాఠశా లలో, అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు 'మిషన్ శక్తి' 100 రోజుల కార్యక్రమంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కిశోర బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పిం చాలని సూచించారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అత్యవసర స్థితిలో బాలికలు తమను తాము ఏ విధంగా రక్షిం చుకోవాలో వివరించారు. కార్యక్రమంలో సూప ర్‌వైజర్ సుబ్బలక్ష్మి, శకుంతల పాల్గొన్నారు.

నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగావకాశాలు

• డీఈఓ ప్రేమ్‌కుమార్



ధర్మవరం హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న డీఈఓ ప్రేమ్‌కుమార్

శృంగవరపుకోట: విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొం దించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ అన్నారు. ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో భవిష్యత్ నైపుణ్యాలపై రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్ర మాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవడం వల్ల భవిష్యత్‌లో ఉద్యోగావకాశాలు మెరుగుపర్చుకోవ చ్చన్నారు. రెండు రోజుల కార్యశాలలో రోబోటిక్స్, ఏఐ, ఎలక్ట్రానిక్స్, డిజిటల్ థింకింగ్, తదితర అంశా లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా రంగాల్లో విద్యార్థులు ఆసక్తి పెంచుకోవడంతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. అనం తరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్, ఇన్నోవేషన్స్ మిషన్ ప్రతినిధి ప్రతీక్, డీఏఎంలో ప్రసాద్, సీఎంఓ ఆదినారాయణ, ఎంఈఓ నర్సిం గరావు, ధర్మవరం హబ్ పరిధిలో ఉన్న కుమరాం, జామి, లక్కవరపుకోట, దెందేరు పాఠశాలలకు చెం దిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.